జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం కావాలి

కలెక్టరేట్: కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కార్పొరేషన్/కలెక్టరేట్, జనవరి 3: జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకంగా మారాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పలు ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, అధికారులు శుక్రవారం కలెక్టర్‌ను కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు నోటుబుక్‌లు, పెన్నులు అందజేశారు. పలు ప్రభుత్వ శాఖల సంఘాల ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. అంతకుముందు ప్రజా సంబంధాలశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, లక్ష్మీకిరణ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇన్‌చార్జి డీఆర్వో పవన్‌కుమార్, ఆర్డీవో కే మహేశ్వర్ పాల్గొన్నారు. అలాగే మేయర్ యాదగిరి సునీల్‌రావు కలెక్టర్‌ను కలిసి న్యూయర్ విషెస్ చెప్పారు. తర్వాత నోట్‌బుక్స్, పెన్నులను అందించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను డీఆర్డీవో అధికారి వీ శ్రీధర్‌తో కలిసి సందర్శించారు.

డ్రైవర్ల పాత్ర కీలకం

తెలంగాణచౌక్, జనవరి 3: ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకమని ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ మేనేజర్ బీ రాజు పేర్కొన్నారు. ఆర్టీసీలో అద్దె ప్రాతిపదిక బస్సులు నడుపుతున్న ఈవీ బస్ డ్రైవర్లకు శుక్రవారం నగరంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆర్ఎం హాజరై, మాట్లాడారు. ప్రతి డ్రైవర్ రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ఇక్కడ డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి, సత్యనారాయణ, డీఎంలు మల్లయ్య, విజయమాధురి ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★YRG CARE రామగుండం TI ప్రాజెక్ట్ పెద్దపల్లి జిల్లాలో పనిచేయుటకు 1 ORW (Out Rich Worker) కావలెను. Qly: 10th, HIV/AIDS నివారణలో పని చేసిన 3 సం॥రాల అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. జీతం: 10,500/- TA: 1500/- Application Last Date: 6-1-2025, Email:ramagundamti@yrgcare.org
సెల్: 6303172742, 9949464787
NTK-335657
PLOT FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కోర్టుచౌరస్తా, జనవరి3: ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీ ప్రతిమ శుక్రవారం ఆవిష్కరించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్‌కుమార్, కార్యదర్శి బీమా సాహెబ్, ఐలు జిల్లా కన్వీనర్ జీ సత్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు లచ్చిరెడ్డి, గుణవథ్‌సింగ్, రాచకొండ ప్రభాకర్, లక్ష్మణరావు, కేసీ మూర్తి, కత్రోజ్ ప్రభాకర్, జనార్దన్‌గౌడ్, రాజేశ్, మహేశ్, సతీశ్, తిరుపతి, దిలీప్, హరికృష్ణ, భవాని, సవిత, లావణ్య, రజిని, అనూష, కన్నూరి సురేశ్, మహేందర్, నరేశ్ ఉన్నారు.

విద్యార్థికి సైకిల్ వితరణ

కమాన్‌చౌరస్తా, జనవరి 3: సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిరుపేద విద్యార్థి తునికి ఆదిత్య (ఎనిమిదో తరగతి) కి శ్రీ సప్తగిరి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ వితరణ చేశారు. ఇటీవల విద్యార్థి తండ్రి మృతిచెందగా, కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేని కారణంగా ఆ విద్యార్థిని గుర్తించి సైకిల్ అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. లైన్స్ క్లబ్ పూర్వ జోన్ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీహరిరెడ్డి ఆ విద్యార్థికి చదువుకు సంబంధించి సంవత్సరానికి రూ.10వేలు అందిస్తానని తెలిపారు. ఇక్కడ క్లబ్ అధ్యక్షుడు గునుకుల సత్యనారాయణ రెడ్డి, హెచ్ఎం ఎం రాజేందర్, లయన్స్ క్లబ్ బాధ్యులు కొండం అంజిరెడ్డి, అనవేని శ్రీనివాస్, డీ తిరుపతి, గాజుల రవీందర్ ఉన్నారు.

కార్పొరేషన్: పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు హరిశంకర్, నేతలు

వీణవంక: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళా అధ్యాపకులకు సన్మానం

తెలంగాణచౌక్: జ్యోతిబాపూలే మైదానంలో నివాళులర్పిస్తున్న బీసీ సంఘాల నాయకులు

ఆదర్శం.. సావిత్రీబాయి పూలే

ముకరంపుర: సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, ఉద్యోగులు

- జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన అధికారులు, నేతలు
- ప్రతిఒక్కరూ అడుగుజాడల్లో నడవాలని పిలుపు
- పాఠశాలల్లో ఘనంగా మహిళా దినోత్సవం
- మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

కరీంనగర్ నెట్‌వర్క్, జనవరి 3: సంఘ సంస్కర్త, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సావిత్రీబాయి పూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా సమాజానికి విద్యనందించడం కోసం ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని జీవితాన్ని త్యాగం చేసిన మహానీయురాలను పూలే.. అడుగుజాడలో ప్రతి మహిళా నడుచుకొని ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కాగా, పూలే జయంతిని పురస్కరించుకుని పలు పాఠశాలల్లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. సావిత్రీబాయి జీవిత విశేషాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. పలు పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

చిగురుమామిడి, జనవరి 3: మాజీ సర్పంచులు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జక్కుల రవీందర్, మాజీ సర్పంచులు శుక్రవారం ఒక ప్రకనటలో కోరారు. రెండేండ్లుగా గ్రామాల్లో చేపట్టిన పనులకు బిల్లులు రాకపోవడంతో వడ్డీలు ఎక్కువ అవుతున్నాయని, వాటిని తీర్చలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ సన్నిళ్ల వెంకటేశం, బెజ్జంకి లక్ష్మణ్, పెద్దపల్లి భవానీ అరుణ్‌కుమార్, పిట్టల రజితా శ్రీనివాస్, సుద్దాల ప్రవీణ్, గుంటి మాధవీతిరుపతి, గునుకుల అమూల్య మధుసూదన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆక్రమణల కూల్చివేత

కరీంనగర్ రూరల్, జనవరి 3: బొమ్మకల్‌లోని సర్వే నంబర్ 765లోని ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాన్ని శుక్రవారం ఆర్ఐ వాస్తవిక్, సర్వేయర్ సంతోష్, కార్యదర్శి హిదైతుల్లా పరిశీలించి కూల్చివేయించారు. బొమ్మకల్‌లోని ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై ఆర్టీవో మహేశ్వర్ విచారణ చేపట్టి, స్థలాలను కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

జ్ఞానమే నిజమైన ఆభరణం

చొప్పదండి, జనవరి3: జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేశ్, సీఐ ప్రకాశగౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఎస్ఐ గొల్లపెల్లి అనూష ఆధ్వర్యంలో మహిళల రక్షణ-సైన్స్-డ్రగ్స్ మూడనమ్మకాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఇక్కడ భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేశ్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఓం ప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అన్ని రంగాల్లో నగరం అభివృద్ధి

కార్పొరేషన్, జనవరి 3: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ₹1,300 కోట్ల పనులు పూర్తి చేసి.. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత తమ పాలకవర్గానికి దక్కిందని మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం 14వ డివిజన్‌లో సప్తగిరి కాలనీ ప్రభుత్వ పాఠశాల సమీపంలో ₹13లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం, 18వ డివిజన్‌లో ₹40లక్షలతో మంచినీటి పైపులైన్, 1వ డివిజన్‌లో ₹37లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించి, మాట్లాడారు. కరీంనగర్‌ను అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గత నాలుగున్నర ఏళ్లుగా పని చేస్తున్నామన్నారు. రేకుర్తి, తీగలగుట్టపల్లిలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. నగరంలోని అన్ని డివిజన్లలో నగరపాలక సంస్థ సాధారణ నిధులు ₹40కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. వారంలోగా మరో ₹30 కోట్ల అభివృద్ధి పనులకు టెండర్లు పిలుస్తున్నామని తెలిపారు. విలీన గ్రామాల డివిజన్లలో మంచినీటి కొరతను తీర్చాలనే లక్ష్యంతో ఇటీవలే అమృత్-2లో పైపులైన్ పనులు, రిజర్వాయర్ల పనులు ప్రారంభించామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నగర అభివృద్ధి కోసం ₹347 కోట్లు కేటాయించిందని తెలిపారు. విలీన గ్రామాల డివిజన్లకు ₹50 కోట్ల చొప్పున కేటాయించాలన్నారు. ఇక్కడ కార్పొరేటర్లు సుధగోని మాధవి కృష్ణగౌడ్, ఎడుర్ల రాజశేఖర్, దిండిగాల మహేశ్, కొలగాని శ్రీనివాస్, ఈఈ సుబ్రహ్మణ్యం, డీఈ అయూబ్‌ఖాన్, లచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ రవీందర్, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

భవిష్యత్ విద్యుత్ వాహనాలదే

హుజూరాబాద్ రూరల్, జనవరి 3: విద్యుత్ వాహనాలదే భవిష్యత్ అని కిట్స్ డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం సింగాపూర్ కిట్స్ కళాశాల సమావేశ మందిరంలో జరిగిన విద్యుత్ వాహనాల అవగాహన సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇక్కడ ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరయ్య, కళాశాల రిజిస్ట్రార్ వీ రాజేశ్వర రావు, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీ ఇంద్రనీల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ యోగేష్ ఫండలిక్, అధ్యాపకుడు రాకేశ్ ఉన్నారు.

కొండెంగల ప్లెక్సీలు పంపిణీ చేస్తాం

కార్పొరేషన్, జనవరి 3: నగరంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కొండెంగ, కొండముచ్చుల ప్లెక్సీలను అందిస్తామని నగర కమిషనర్ ఛాహత్ భాజ్‌పాయ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం మంకమ్మతోటలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కోతుల భ యంతో గాయపడగా, ఆమె విచారం వ్యక్తం చేశారు. కోతులను తరిమి వేసేందుకు గానూ ప్లెక్సీలను అందిస్తామని తెలిపారు. అలాగే కోతుల బెడద ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో వాటిని పట్టుకొని అడవుల్లో వదిలేస్తున్నామన్నారు.

ప్రణాళికలు సిద్ధం చేయాలి

కార్పొరేషన్, జనవరి 3: నగరంలో శిథిలావస్థకు చేరిన డ్రైనేజీలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని కమిషనర్ ఛాహత్ బాజ్‌పాయ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆమె 22, 23వ డివిజన్ పరిధిలో పర్యటించి పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ఇక్కడ కార్పొరేటర్ కళ్యాణి శ్రీనివాస్ ఉన్నారు.

ఇంగ్లిష్ ఒలింపియాడ్ పోటీలు

సైదాపూర్, జనవరి3: వెన్నంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ఉపన్యాసం, ఇంగ్లిష్ ఒలింపియాడ్‌లో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. మండల స్థాయిలో వెంగల అశీష్‌వర్ధన్ ప్రథమస్థానం, ఉపన్యాస పోటీలో ఆవునూరి అక్షయ ప్రథమస్థానం, శివ ద్వితీయ స్థానం పొంది జిల్లాస్థాయికి ఎంపికకాగా, పాఠశాలలో ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎం ప్రభాకర్‌రెడ్డి అభినందించారు.

హుజూరాబాద్ టౌన్, జనవరి3: తెలంగాణ ఇంగ్లిష్ ఒలింపియాడ్‌లో భాగంగా శుక్రవారం పట్టణంలో నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో హుజూరాబాద్ ఉన్నత పాఠశాల విద్యార్థి అభినవ శ్రీ, చెల్పూర్ ఉన్నత పాఠశాల విద్యారిథ పీ విశ్వేశ్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అలాగే ఆంగ్ల ఉపన్యాస పోటీల్లో హుజూరాబాద్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వీ వర్షిత, పెద్దపాపయ్యపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థిని సంజన రెండో స్థానంలో నిలిచింది. ఇంగ్లిష్ మండల కన్వీనర్లు బేతి తిరుపతిరెడ్డి, ఎం పవన్, ఆంగ్ల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

చొప్పదండి, జనవరి3: మండల వనరుల కేంద్రంలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆంగ్ల భాష, ఇంగ్లిష్ ఒలింపియాడ్, లొకేషన్ పోటీలు నిర్వహించారు. ఇంగ్లిష్ ఒలింపియాడ్ పోటీల్లో చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల శ్రీ రుత్విక్, కైరునిస కదండి బాలికల ఉన్నత పాఠశాల టీచర్లు భవ్యశ్రీ కావ్య, మోడల్ స్కూల్ గౌతమ్, కేజీబీవీ రమ్య మనుశ్రీ ప్రథమ, ద్వితీయ స్థానాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఇక్కడ ఈఎల్‌టీసీ కన్వీనర్ శ్రీ సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యాయులు నర్సయ్య, శివప్రసాద్, శారద, సుధారాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 3: నగునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాష ఉపాధ్యాయుల అసోసియేషన్ సౌజన్యంతో తెలంగాణ ఇంగ్లిష్ ఒలింపియాడ్ వక్తృత్వ పోటీలు నిర్వహించారు. నగునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్ హరిని, మొగుడంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పూజిత ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందారు. అలాగే వక్తృత్వ పోటీల్లో జూబ్లినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కీర్తన, నగునూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ఎస్ హరిప్రియ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందారు. వీరిని ఎంఈవో రవీందర్ అభినందించారు.

శంకరపట్నం, జనవరి 3: జిల్లాస్థాయి ఒలింపియాడ్ పోటీలకు మొలంగూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం చరితేజ్ (8వ తరగతి) ఎంపికయ్యాడు. శుక్రవారం కేశవపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహించగా, ఉపన్యాస విభాగంలో చరితేజ్ ద్వితీయ స్థానంలో నిలిచి, జిల్లాస్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా చరితేజ్‌కు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సుభాష్ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ నెల 18న జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా స్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్ పోటీలకు అర్హత సాధించినట్లు హెచ్ఎం కంకణాల నీరజ తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎంతో పాటు ఆంగ్ల ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రావు దేశ్‌ముఖ్ సంతోషం వ్యక్తం చేశారు.

రామడుగు, జనవరి 3: మండల కేంద్రం లోని మోడల్ స్కూల్‌లో శుక్రవారం నిర్వ హించిన మండల స్థాయి ఈఎల్‌టీఏ ఒలిం పియాడ్ లో విద్యార్థినులు స్రవంతి, శరణ్య, ఉపన్యాస పోటీల్లో శరణ్య, అశ్విత ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆడెపు మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు నాగరా జు, శ్రీనివాస్, సుధ అభినందించారు.

శంకరపట్నం: చరితేజ్‌కు ప్రశంసా పత్రం అందజేస్తున్న కాంప్లెక్స్ స్కూల్ హెచ్ఎం సుభాష్

పోలీస్ కస్టడీలో భూ కబ్జా నిందితుడు

రాంనగర్ జనవరి 3: నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి.. భూఆక్రమణకు పాల్పడిన అబ్దుల్ అజీజ్‌ను గత నెల 28న పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన సమాచార సేకరణ, విచారణ, కోర్టు ద్వారా శుక్రవారం(24 గంటల) పోలీసులు కస్టడీకి తీసుకున్నట్లు కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు. కస్టడీలోకి తీసుకున్న అబ్దుల్ అజీజ్ నుంచి మరింత విలువైన సమాచారం సేకరించేందుకు గానూ అతడి ఇంటిలో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు.

రసాయనాల పంపిణీ

గంగాధర, జనవరి 3: ఎన్ఎఫ్ఎస్ఎం పథకంలో భాగంగా వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గట్టుభూత్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వరి కొయ్యలలో మక్క సాగు చేస్తున్న రైతులకు కలుపు మందు రసాయనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఇక్కడ ఏవో శ్రీనివాస్, ఏఈవో గోపిచంద్ ఉన్నారు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ) Canara Bank
కరీంనగర్ శాఖ
2-3-136, మోర్ సూపర్ మార్కెట్ పైన, 1వ అంతస్తు, కమాన్ సర్కిల్ సమీపాన, కరీంనగర్-505 001.
వాహనం వేలం అమ్మకం ప్రకటన
కెనరా బ్యాంక్ కరీంనగర్ శాఖ, కమాన్ సర్కిల్ సమీపాన, కరీంనగర్-505 001చే వేలం వేయబడు దిగువ తెలిపిన చరాస్తులను కొనుగోలు చేయుటకు ప్రజల నుండి ఆఫర్లు కోరబడుచున్నవి:
రుణగ్రహీత(లు): శ్రీ చావరియా ధరమ్ సింగ్, తండ్రి: చోట జై సింగ్, ఇ.నెం. 4-5-313, వాల్మీకి నగర్, కరీంనగర్, తెలంగాణ-505 001 (A/c No.170000875134) నుండి నుండి కెనరా బ్యాంక్, కరీంనగర్ శాఖకు బకాయి రూ. 9,05,485.93, దానిపై బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన దిగువ వివరించిన చరాస్తులు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 14-02-2025న ఉ॥ 11.00 గం. నుండి మ॥ 12.00 గం. వరకు బహిరంగ వేలంలో విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. బయానాను 13-02-2025న లేదా ఆలోగా సా॥ 4.00 గం.లోగా డిపాజిట్ చేయవలెను.

చరాస్తి ఐటంల వివరాలు మరియు పూర్తి వివరణ		
చరాస్తులు (ఐటంల వివరణ)	రిజర్వు ధర	బయానా
EICHER 380 USJ TRACTOR BSIIIA Regn No : TS 02 UD 1145	రూ.6,00,000/-	రూ.60,000/-

1) ఆఫర్ లెటర్ మరియు కెనరా బ్యాంక్ పేరున DD/RTGS /NEFTని రిజర్వు ధరలో 10% బయానా (గెలుపొందిన బిడ్డరకు వాపసు చేయబడుతుంది)తో పాటు సీల్డు కొటేషన్లు కోరబడతున్నవి. 2) వేలం తేది & సమయం: శాఖ ఆవరణలో 14-02-2025 న ఉ॥ 11.00 గం.నుండి మ॥ 12.00 గం.వరకు. 3) కొటేషన్ల దాఖలు కొరకు చివరి తేది: 13-02-2025న సా॥ 4.00 గం. వరకు. 4) గెలుపొందిన బిడ్డర్లు అమ్మకం ధరలో 25% (ఇది వరకే చెల్లించిన బయానా కలుపుకుని) అతని / ఆమె పేరున అమ్మకం కొట్టివేయబడిన వెంటనే మరియు అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలో మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి. అమ్మకం ధర చెల్లించుటలో గెలుపొందిన బిడ్డరు విఫలమైతే, అతని డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది. 5) సీల్డు కొటేషన్లు దాఖలుకు ముందు వాహనం తనఖీ చేసుకొనుట మరియు తమకు తాము సంతృప్తి చెందుట కాగోరు బిడ్డర్ల బాధ్యత. 6) కాగోరు బిడ్డర్లు బిడ్ దరఖాస్తులతో సహా KYC డాక్యుమెంట్లు దాఖలు చేయాలి. 7) ఎటువంటి కారణం తెలియజేయకుండా వేలం వాయిదా వేయుట / రద్దు చేయుట లేదా నియమ నిబంధనలు మార్చుటకు ఆధీకృత అధికారి హక్కును కలిగి ఉన్నారు.
గమనిక: కాగోరు బిడ్డరు గ్యారేజి చార్జీలు, పన్నులు, మరమ్మతు చార్జీలు వంటి వాహనం బకాయిలను భరించాలి. తదుపరి వివరాల కొరకు సంప్రదించండి, మేనేజర్: 7382932191.
తేది: 03-01-2025, ప్రదేశం: వరంగల్. సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.

కిసాన్‌నగర్‌లో తాగునీటి తిప్పలు

కార్పొరేషన్, జనవరి 3: నగరంలోని కిసాన్‌నగర్‌లో గత 15 రోజులు గా మంచినీటి సరఫరాలో తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయని కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో తమ డివిజన్‌కు నీటి సరఫరా చేయడం లేదని, కనీసం ట్యాంక ర్ల ద్వారా కూడా మం చినీటి అందించడం లే దని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను తీర్చాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు ఖలీం, అహ్మద్, సాజీద్, సలీం, ఎజాజ్ తదితరులు ఉన్నారు.

భూముల పరిశీలన

సైదాపూర్, జనవరి3: రాయికల్‌లోని 237 సర్వే నంబర్‌లో గౌరవెల్లి కాలువ కోసం భూములను హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్‌బాబు, ఎఫ్ఆర్వో లత శుక్రవారం పరిశీలించారు. సర్వే నంబర్‌లోని భూములను తహసీల్దార్ మంజుల, అధికారులతో కలిసి పరిశీలించి, విచారణ చేశారు.

కార్యవర్గం

హుజూరాబాద్ టౌన్, జనవరి 3: బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ హుజూరాబాద్ మండలాధ్యక్షుడిగా కాట్రపల్లికి చెందిన పెరుమాండ్ల కోటేశ్వర్‌గౌడ్ నియామకమయ్యారు. వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుడికాల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు పంజాల తిరుపతిగౌడ్ అధ్యక్షతన శుక్రవారం పట్టణంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మండల కమిటీ ఉపాధ్యక్షుడిగా కందుకూరి భాస్క రాచారి, ప్రధాన కార్యదర్శిగా వేముల రమేశ్, కార్యదర్శిగా కట్ల రవీం దర్, ప్రచార కార్యదర్శిగా దాసరి రాజు, సోషల్ మీడియా కన్వీనర్‌గా కోలా సాయికుమార్, సోషల్ మీడియా కో కన్వీనర్‌గా చిదురాల శ్రావణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పత్తిపాక భావన ఋషి, నియామ కమయ్యారు. ఇక్కడ రాష్ట్ర కార్యదర్శులు బోయిన సంపత్ ముదిరా జ్, రావుల రాజేశ్, తదితరులు ఉన్నారు.

పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

కలెక్టరేట్, జనవరి 3: వ్యక్తిగత పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కళావతి పేర్కొన్నారు. నగరంలోని కిసాన్‌నగర్ సెక్టార్ పరిధిలో గల అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం సభ నిర్వహించారు. అర్బన్ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో సూపర్‌వైజర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని మహిళ శుక్రవారం సభకు విధిగా హాజరుకావాలని సూచించారు. ఇక్కడ వైద్యాధికారి సల్మా, కార్పొరేటర్ కుర్ర తిరుపతి, బీసీ సతీశ్, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ ఆవుల సంపత్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కమాన్‌చౌరస్తా, జనవరి 3: నిరవధిక సమ్మెలో ఉన్న ఎస్ఎస్ఏ, కేజీబీవీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీ రాజిరెడ్డి కోరారు. కరీంనగర్‌లోని ఓల్డ్ హైస్కూల్‌లో శుక్రవారం నూతన సంవత్సర డీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ నాయకులు క